సూర్య www.suryaa.com
18 వ వసంతంలోకి ...
శనివారం 15 ఫిబ్రవరి 2025 , పేజీలు 04
అదిలాబాద్ - మంచిర్యాల
సూర్య www.suryaa.com
★ నిర్మల్ ★ కొమురంభీం ఆసిఫాబాద్



### గ్రామ పంచాయతీ,ఎంపిటిసి జడ్పీటీసీ

# ఎన్నికల -2025 నిర్వహణకు సన్నద్ధం కావాలి

**- జిల్లా పాలనాధికారి రాజర్షి షా**



**ఆదిలాబాదు,సూర్య మేజర్ న్యూస్ :**
గ్రామ పంచాయతీ,ఎంపిటిసి జడ్పీటీసీ ఎన్నికల -2025 నిర్వహణకు సన్నద్ధం కావాలని జిల్లా పాలనాధికారి రాజర్షి షా అన్నారు.గ్రామ పంచాయితి, ఎంపిటిసి, జడ్పీటీసీ ఎన్నికలు,2025- రిటర్నింగ్ , అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకు శుక్రవారం జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.

( మిగితా 2 లో)

### పర్యావరణ పరిరక్షణ

# మనందరి బాధ్యత

**-జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.**

**నిర్మల్ ఫిబ్రవరి 14, సూర్య మేజర్ న్యూస్**
పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు.జిల్లాలో 10వ తేదీ నుంచి చేపట్టిన ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం ఉదయం పట్టణంలోని కలెక్టరేట్ చౌరస్తా రహదారి విభాగిని మధ్యలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులు, అధికారులతో కలిసి కలెక్టర్ మొక్కలను నాటారు. విద్యార్థులంతా పాఠశాల స్థాయి నుంచే పారిశుద్ధ్యం, పర్యావరణ పరిరక్షపై అవగాహన కలిగి ఉండి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని కలెక్టర్ అన్నారు. సమాజంలో మెరుగైన పారిశుద్ధ్యం, మొక్కల పెంపకం ఆవశ్యకతను విద్యార్థులు కుటుంబ సభ్యులకు తెలియజేయాలన్నారు. ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాల్లో భాగంగా జిల్లాలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో ఇప్పటికే పెద్ద ఎత్తున పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టి, పరిశుభ్రంగా తీర్చిదిద్దినట్లు తెలిపారు. ప్రజలందరూ తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ పట్టణాన్ని స్వచ్ఛ నిర్మల్ గా తీర్చిదిద్దేందుకు సహకరించాలని కలెక్టర్ కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఆర్డీఓ రత్నకళ్యాణి, డిఈఓ పి. రామారావు, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, డిఈ హరి భువన్, అధికారులు, వివిధ పాఠశాలల విద్యార్థులు, సిబ్బంది





### ప్రతి ఒక్కరు ఆధార్ కార్డును

# కలిగి ఉండేలా చర్యలు చేపట్టాలి

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్ ఫిబ్రవరి 14, సూర్య మేజర్ న్యూస్**
ప్రతి ఒక్కరు ఆధార్ కార్డును కలిగి ఉండేలా చర్యలు చేపట్టాలని



జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం హైదరాబాదు ప్రాంతీయ ఆధార్ కార్యాలయ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈసందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని ఆధార్ కేంద్రాలలో సులువుగా ఆధార్ నమోదు, పేరు, చిరునామ తదితర వివరాలు మార్పులు, చేర్పులు చేసేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా కేంద్రంలోని బ్రహ్మపురిలో గల ప్రధాన తపాలా కార్యాలయంలో పూర్తిస్థాయి ఆధార్ నమోదు కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజలంతా ఈ అవకాశాన్ని వినియోగించుకొని నూతన ఆధార్ కార్డు, ఆధార్‌లో మార్పు చేర్పులు చేసుకోవచ్చునని తెలిపారు. ఆధార్ సేవలలో సాంకేతిక సమస్యలు తలెత్తిన వెంటనే అధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించాలన్నారు. ఇప్పటికే జిల్లాలో పలు ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకులలో ఆధార్ సేవా కేంద్రాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసుపత్రుల్లో శిశువులు జన్మించిన వెంటనే వారి తల్లిదండ్రుల నుంచి సంబంధిత ధ్రువీకరణ పత్రాలు తీసుకొని శిశువులకు తగు ధ్రువీకరణ పత్రాలను మంజూరు చేయాలన్నారు. ప్రతి ఒక్కరికి ఆధార్ కార్డు కలిగి ఉండేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఆధార్ కార్డులలో మార్పులు చేర్పులకు సంబంధించి సేవలను ప్రజలందరికీ అందుబాటులోకి తీసుకురావాలన్నారు. త్వరలోనే ప్రత్యేక శిబిరాలను ఏర్పాటుచేసి, ఆధార్ కార్డులలో తప్పుగా ముద్రించబడిన వివరాలను సరిచేయడానికి చర్యలు తీసుకుంటామన్నారు. అన్ని పాఠశాలలను విద్యార్థుల యొక్క ఆధార్ కార్డులలో తప్పులు ఉన్నట్లుగా గుర్తిస్తే వాటిని సరి చేసుకునేలా ప్రోత్సహించాలన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, డిఈఓ పి. రామారావు, పోస్ట్ మాస్టర్ వెంకటరావు, డిటిడివో అంబాజీ, సిడిపివో నాగలక్ష్మి, లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

**అదిలాబాద్,(బేల), ఫిబ్రవరి 14, : మేజర్,సూర్య న్యూస్:**
మహిళలందరూ తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శుద్ధ వహించాలని ఐకెపి ఎపిఎం సుజాత మహిళలకు సూచించారు. శుక్రవారం బేల మండల కేంద్రంలోని పద్మావతి మండల సమైక్య సమావేశ మందిరం లో మహిళా సంఘాలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఏపీఎం సుజాత మాట్లాడుతూ సేర్ప్ ఆధ్వర్యంలో మహిళలకు ఆర్థిక స్వలంబనతో పాటు మహిళ సంఘాల సభ్యలకు ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించడం జరుగుతుందని అన్నారు. అందులో భాగంగానే మహిళలు గర్భం దాల్చినప్పటి నుంచి రెండు సంవత్సరాల పిల్లలు పెరిగే వరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు పై అవగాహన కల్పించారు. అలాగే తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.వ్యక్తిగత పరిశుభ్రతపై వివరించారు. ఈ కార్యక్రమంలో ఐకెపి సీసీలు శరత్ రెడ్డి , ప్రమోద్,దేవానంద్,లక్ష్మి,మహిళ సమైఖ్య అధ్యక్షురాలు మంజూష, కార్యదర్శి భీం భాయి,వీఓఏలు,మహిళ సంఘాల సభ్యలు తదితరులు పాల్గొన్నారు.



### కాసిపేటను 100 శాతం అక్షరాస్యత

# మండలంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

**- జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్**

**మంచిర్యాల,సూర్య మేజర్ న్యూస్ :**
సమాజంలో చదువు రాని వారి కోసం చదువుకున్న మనం బాధ్యత వహించి చదువు చెప్పాలని, కాసిపేటను 100 శాతం అక్షరాస్యత మండలంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పని చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ అన్నారు. శు క్రవారం జిల్లా కేంద్రంలోని సైన్స్ సెంటర్లో



అక్షర వాలంటీర్లు, సూపర్వైజర్లకు చదువు నేర్పించడంపై ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి జిల్లా వయోజన విద్యాశాఖ అధికారి పురుషోత్తం నాయక్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, జిల్లా అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమశాఖ అధికారి నీరటి రాజేశ్వరి, ఎస్.సి. కార్పొరేషన్ ఈ.డి. దుర్గాప్రసాద్, జిల్లా విద్యాశాఖ అధికారి లలిత లతో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని వయోజన



విద్య, వెనుకబడిన తరగతుల అభివృద్ధి, మైనార్టీ, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి, విద్యాశాఖల అధికారులు తమ పరిధిలోని సిబ్బంది. సమన్వయంతో కాసిపేట మండలంలో 100 రోజుల్లో 100 శాతం అక్షరాస్యత సాధించాలని, ఇందు కొరకు అన్ని శాఖలు సహాయ సహకరాలు అందించాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో కాసిపేట మండలంలోని 2 వేల 5 మంది మహిళలు, 1 వేయి 447 మంది పురుష నిరక్షరాస్యులకు చదువు నేర్పించి అక్షరాస్యులుగా తీర్చిదిద్దే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని, అధికారులు, సిబ్బంది. అక్షర వాలంటీర్లు, చదువుకున్న వారు తమ వంతు బాధ్యత వహించి అక్షరాస్యులుగా మార్చాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సెక్టోరల్ అధికారి కె.చౌదరి,క్వాలిటీ ఎడ్యుకేషన్ సమన్వయకర్త సత్యనారాయణ మూర్తి, సమన్వయకర్తలు, రీసోర్స్ పర్సన్లు, అక్షర వాలంటీర్లు, సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

నేటి దినపత్రిక సూర్య
శనివారం 15 ఫిబ్రవరి 2025

# గ్రామ పంచాయతీ,ఎంపిటిసి జడ్పీటీసీ ఎన్నికల -2025 నిర్వహణకు సన్నద్ధం కావాలి

### - జిల్లా పాలనాధికారి రాజర్షి షా

**మొదటి పేజీ తరువాయి...**



ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నిర్వహణ బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించేందుకు అన్ని విధాలుగా సన్నద్ధం కావాలని గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం ముందస్తుగానే అన్ని ఏర్పాట్లను పూర్తి చేసుకోవాలని సూచించారు. నియమ, నిబంధనలపై పూర్తి అవగాహన కలిగివుండాలను ఎలాంటి వివాదాలు, తప్పిదాలకు తావులేకుండా నిబంధలను తూచా తప్పకుండా పాటిస్తూ ఎన్నికల విధులను జాగ్రత్తగా నిర్వర్తించాలని హితవు పలికారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారులు క్రియాశీలక పాత్ర పోషించాల్సి ఉంటుందన్నారు. ఎన్నికల కమిషన్ ప్రకటననుసరిస్తూ ఆర్.ఓలు నోటిఫికేషన్ జారీ చేసి,ఆ రోజు నుండే సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాల ఎన్నిక కోసం నామినేషన్లు స్వీకరించాల్సి ఉంటుందని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకుని నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు అనువుగా ఉండే గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ముందుగానే ఎంపిక చేసుకుని, నోటిఫికేషన్‌లో స్పష్టంగా వివరాలను పొందుపర్చాలని అన్నారు. నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహరణ ప్రక్రియలను మార్గదర్శకాలకు అనుగుణంగా పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. సమయపాలనను పక్కాగా పాటిస్తూ, నామినేషన్ల స్వీకరణ కేంద్రం గదిలో తప్పనిసరిగా గోడ గడియారం అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. నామినేషన్లు దాఖలు చేసేందుకు వచ్చే అభ్యర్థుల తోపాటు వారి ప్రతిపాదకులు స్థానికులేనా అన్నది ఓటరు జాబితా ఆధారంగా నిర్ధారణ చేసుకోవాలని అన్నారు. అదేవిధంగా నామినేషన్ల ఉపసంహరణ కోసం అభ్యర్థులు కాకుండా, వారి తరపున ప్రతిపాదకులు వచ్చిన సమయంలో మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలని,ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన తరువాతనే ఉపసంహరణకు అనుమతించాలని కలెక్టర్ సూచించారు. బ్యాలెట్ పేపర్‌లో అభ్యర్థుల పేర్లను అక్షర క్రమం ఆధారంగా వరుసగా ముద్రించాల్సి ఉంటుందని,ఓటరు జాబితాలోని పేరును అక్షరక్రమం కోసం పరిగణలోకి తీసుకుంటే ఇబ్బందులు తలెత్తేందుకు ఆస్కారం ఉండదని తెలిపారు. అభ్యర్థులు ఎన్ని సెట్ల నామినేషన్లు సమర్పిస్తే, అన్ని నామినేషన్ల దరఖాస్తులను తప్పనిసరిగా పరిశీలించాలని, వాటిలో ఎన్ని ఆమోదించబడ్డాయి, ఎన్ని తిరస్కరణకు గురయ్యాయి, అందుకు గల కారణాలు ఏమిటీ అనే అంశాలను వెల్లడించాల్సి ఉంటుందని అన్నారు. నోటిఫికేషన్ జారీ చేసిన నాటి నుండి ప్రతి రోజు త్వరితగతిన డైలీ రిపోర్టును పంపించాలని, సంబంధిత వెబ్ సైట్లో అభ్యర్థుల నామినేషన్ పత్రాలను స్కాన్ చేసి అప్లోడ్ చేయాలని సూచించారు. నామినేషన్ల స్వీకరణ చివరి సమయంలో, విత్ డ్రా సమయాల్లో వీడియో చిత్రీకరణ చేయిస్తే, తగిన ఆధారాలుగా ఉపయోగపడతాయని తెలిపారు. నామినేషన్ల ప్రక్రియ నిబంధనలకు అనుగుణంగా పక్కాగా జరిగితే, పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలు సజావుగా జరిగేందుకు అవకాశం ఉంటుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని నోటిఫికేషన్ జారీ, నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ,ఉపసంహరణ ప్రక్రియలను సమర్ధవంతంగా నిర్వహించాలని ఆర్.ఓలు, సహాయ ఆర్.ఓలకు కలెక్టర్ మార్గనిర్దేశం చేశారు. ఈ సందర్భంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఎన్నికలమాస్టర్ శిక్షణా నిర్వాహకులు లక్ష్మణ్ వివరించారు. ఈ శిక్షణలో ట్రైనీ కలెక్టర్ అభీగ్యాన్, జిల్లా పరిషత్ సీఈఓ జితేందర్, డిఎల్‌పిఓ. ఫణీంద్ర, మాస్టర్ ట్రైనర్లు శివ ప్రసాద్, రాజశంకర్, శ్రీహరి బాబురిటర్నింగ్,సహాయ రిటర్నింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

---

## సమగ్ర శిక్ష, పిఎం.శ్రీ నిధుల ద్వారా ప్రభుత్వ పాఠశాలలో


# మెరుగైన మౌలిక వసతులు కల్పించాలి

### - రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా

**నిర్మల్ ఫిబ్రవరి 14, సూర్య మేజర్ న్యూస్**







సమగ్ర శిక్ష, పిఎం.శ్రీ నిధుల ద్వారా ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన మౌలిక వసతులను కల్పించాలని రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం హైదరాబాదు నుంచి రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి జిల్లాల కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్రంలోని పలు ప్రభుత్వ పాఠశాలలకు మంజూరైన సమగ్ర శిక్ష, పి.ఎం.శ్రీ నిధులను సమర్ధవంతంగా వినియోగిస్తూ, పాఠశాలల్లో అవసరమగు మౌలిక సదుపాయాలన్నీ సమకూర్చుకోవాలన్నారు. జిల్లాలకు విడుదలైన నిధులు, నిధులతో చేపట్టిన పనులు, మిగిలి ఉన్న నిధులకు సంబంధించిన వివరాలను కలెక్టర్ లను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలల్లో సివిల్ వర్క్స్, క్రీడా సామాగ్రి, విద్యార్థులచే పలు కార్యక్రమాల నిర్వహణకు ఈ నిధులను వినియోగించాలన్నారు.

జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ పి ఎం సమగ్ర శిక్ష నిధుల ద్వారా ఇప్పటికే జిల్లాలోని ప్రభుత్వ ప్రభుత్వ పాఠశాలల్లో పలు కార్యక్రమాలను చేపట్టినట్లు తెలిపారు. ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు క్రీడోపకరణాలు, సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించేలా ప్రత్యేక సామగ్రి కొనుగోలు చేయాలన్నారు. సమగ్ర శిక్ష, పీఎం.శ్రీ నిధులను వినియోగిస్తూ పాఠశాలల్లో పలు రకాల ప్రత్యేక దినోత్సవాలను ఘనంగా నిర్వహించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డీఈవో పి. రామారావు, ఏఎస్ సి లింబాద్రి, విద్యాశాఖ అధికారులు రాజేశ్వర్, వెంకటరమణ, శ్రావణి లు, నర్సయ్య, మహేష్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

---

## గాంధారి ఖిల్లా జాతర ఏర్పాట్లపై పోలీస్ సిబ్బందికి సలహాలు సూచనలు ఇచ్చిన బెల్లంపల్లి ఏసిపి రవికుమార్

**రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 14, సూర్య మేజర్ న్యూస్.**




గాంధారి ఖిల్లా లో మూడు రోజులు పాటు జరిగే జాతర బందోబస్త్ వచ్చిన పోలీస్ సిబ్బందికి తగు సూచనలు సలహాలు ఇచ్చిన బెల్లంపల్లి ఏసిపి రవికుమార్. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం భక్తులు గాంధారి ఖిల్లా పైన గల మైసమ్మ తల్లినీ దర్శనం చేసుకోవడం కోసం, వివిధ గ్రామాల నుండి అధికసంఖ్యలో భక్తులు విచ్చేసి పూజలు చేసి మొక్కులు చెల్లించడం ఆనవాయితీగా జరుగుతుందనీ, ఫిబ్రవరి 14 నుండి ఫిబ్రవరి 16 వరకు ఈ జాతర జరుగుతుందనీ, అలాగే జాతర చివరి రోజున గుట్ట కింద దర్బార్ కూడ జరుగుతుందనీ వివరించారు. ఈ జాతర కోసం పోలీస్ డిపార్ట్మెంట్ తరుపున పెద్ద సంఖ్యలో పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేశామని, జాతరకు వచ్చే భక్తులు పోలీస్ వారికి సహకరించి వారు నిర్దేశించిన ఏరియాలో మాత్రమే వారి యొక్క వాహనాలను నిలపాలని, దుకాణాలు పెట్టు వారు పోలీస్ వారు నిర్దేశించిన ప్రదేశాలలో మాత్రమే దుకాణాలు పెట్టి పోలీస్ వారికి సహకరించి జాతర విజయవంతం అయ్యేలా చూడాలని విజ్ఞప్తి చేసారు. గుట్ట మీద అమ్మవారి దర్శనం చేసుకునే వారు క్యూ లైన్ లో మాత్రమే వెళ్లాలని, దర్శనం కోసం గుట్ట పైకి వెళ్లే భక్తులు జాగ్రత్తగా నడవాలని, గుట్ట కింద గల చెరువు వద్దకు వెళ్ళు భక్తులు జాగ్రత్తగా ఉండాలని ఎట్టి పరిస్థితుల్లో చెరువులో దిగే ప్రయత్నం చేసి ప్రమాదలకు గురి కావొద్దని సూచించారు. ప్రజలు, భక్తులు పోలీస్ వారికి సహకరించి, ప్రశాంతంగా అమ్మవారి దర్శనం చేసుకోవాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ తో పాటుగా మందమర్రి సీఐ శశిదర్ రెడ్డి, బెల్లంపల్లి సీఐ ఆఫ్జాలోద్దీన్, తాండూర్ సీఐ.. కుమారస్వామి, రామకృష్ణాపూర్ ఎస్ఐ రాజశేఖర్, సబ్-డివిజన్ ఎస్ఐ లు సిబ్బంది అందరు పాల్గొన్నారు.

---

## అధికారులు శిక్షణను

# సద్వినియోగం చేసుకోవాలి

### - జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి

**ఆసిఫాబాద్, 14 ఫిబ్రవరి సూర్య మేజర్ న్యూస్**





స్థానిక సంస్థలు ఎన్నికలు రానున్న సందర్భంగా ఎన్నికల ప్రక్రియ సమర్ధవంతంగా నిర్వహించేందుకు రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులకు అందిస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృతి జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా ఎం. పి. టి. సి., జెడ్. పి. టి. సి. ఎన్నికల నిర్వహణ కొరకు నియమితులైన రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి లక్ష్మీనారాయణతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియను అధికారులు సమన్వయంతో ఎలాంటి పొరపాట్లు లేకుండా పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు. ఎన్నికలలో భాగంగా ఎం. పి. టి. సి., జెడ్. పి. టి. సి. స్థానాల ఎన్నికలకు రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులుగా నియమించబడిన వారికి కేటాయించడం మండలాలలో ఎలాంటి వివాదాలకు తావు లేకుండా ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి నిధులు నిర్వహించాలని తెలిపారు. ఎన్నికల ప్రక్రియలు ప్రతి అంశంపై అవగాహన కలిగి ఉండాలని, అభ్యర్థుల నామినేషన్ స్వీకరణ, పరిశీలన, ఉపసంహరణ, అభ్యర్థుల తుది జాబితా, గుర్తుల కేటాయింపు, పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా నిర్వహించేందుకు సమన్వయంతో పని చేయాలని, ఎన్నికల నిర్వహణలో అధికారుల పాత్ర కీలకమైనదని అన్నారు. పొరపాట్లకు, వివాదాలకు తావు లేకుండా నోటిఫికేషన్ వెలువడిన వెంటనే ఎన్నికల ప్రవర్తన నియమావళి పటిష్టంగా అమలు చేయాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో శిక్షణలో ఇచ్చే ప్రతి అంశాన్ని తప్పకుండా ఆచరించాలని తెలిపారు. ఎన్నికలను భాగంగా ప్రిసైడింగ్ అధికారులు, పోలింగ్ సిబ్బందికి ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఫారాలు, కవర్లు, పోలింగ్ సామాగ్రి అవసరమైన మేరకు పోలింగ్ రోజున అందుబాటులో ఉంచాలని తెలిపారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో విధులు కేటాయించబడిన అధికారులు, సిబ్బంది తమ విధులను సమర్థవంతంగా నిర్వహించాలని, ఈ క్రమంలో అందిస్తున్న శిక్షణను ఏకాగ్రతతో నేర్చుకోవాలని, ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలించి ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం నడుచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులు, మాస్టర్ ట్రైనర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీగా గెలిపిస్తే ఉపాధ్యాయుల, అధ్యాపకుల గొంతుక నవుతా

## - అశోక్ కుమార్, కరీంనగర్ టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి




**నస్పూర్, ఫిబ్రవరి 14, సూర్య మేజర్ న్యూస్:**
విద్యారంగ సమస్యలపై సంపూర్ణ అవగాహన కలిగిన నన్ను ఎమ్మెల్సీగా గెలిపిస్తే ఉపాధ్యాయుల అధ్యాపకుల గొంతుక నవుతానని కరీంనగర్ టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి అశోక్ కుమార్ తెలిపారు. శుక్రవారం నస్పూర్ ప్రెస్ క్లబ్‌లో మీడియాతో మాట్లాడారు. ఉపాధ్యాయ నియోజక వర్గ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉద్యమ నేపథ్యంతో పాటు ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలపై స్పష్టమైన అవగాహన అనుభవం కలిగిన నాయకుడు అశోక్ కుమార్ ని ఎమ్మెల్సీగా గెలిపించుకోవలసిన బాధ్యత ఉపాధ్యాయులపై,అధ్యాపకులపై ఉందని టిఎస్యూటీఎఫ్, టిపిటిఎఫ్,ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులు ఉపాధ్యాయులకు పిలుపు నిచ్చారు. ఉద్యమాలతో సంబంధం లేని వారు డబ్బు సంచులతో వక్రమర్గాలతో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాన్ని కైవసం చేసుకోవడానికి చూస్తున్నారని,రియల్ ఎస్టేట్ వ్యాపారులు, ప్రైవేటు విద్యాసంస్థల యజమానులు ప్రయత్నం చేస్తున్నారని,వీరి పట్ల ఉపాధ్యాయులు అప్రమత్తతతో ఉండాలని, విద్యారంగ ఉపాధ్యాయ సమస్యలకోసం నిరంతరం పోరాటాలు చేస్తూ నిజాయితీ నిబద్ధతకు మారు పేరుగా నిలిచిన అశోక్ కుమార్‌కి యూనియన్లు,జండాలు, ఎజెండాలకు అతీతంగా ప్రథమ ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఎమ్మెల్సీ అభ్యర్థి అశోక్ కుమార్ మాట్లాడుతూ సీపీఎస్ రద్దు చేయించి ఓపిఎస్ పునరుద్ధరణ చేయిస్తామని, 317 జిఓ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని,కేజిబివి ఉపాధ్యాయులకు సమ్మె కాలపు వేతనం ఇప్పిస్తానని వారికి కనీస వేతన అమలు చేయిస్తామని,పెండింగ్‌లో ఉన్న నాలుగు వేల కోట్ల బకాయలు, పదవి విరమణ పొందిన వారికి పెన్షనరీ బెన్ఫిట్స్‌తో పిఆర్సీ ఇప్పించడానికి కృషి చేస్తానని, గురుకుల పాఠశాల టైంటేబుల్ మార్పిడి చేయిస్తామని, ఉపాధ్యాయులకు సర్వీస్ రూల్స్ అమలు చేసి ప్రభుత్వ ఉత్తర్వుల సంఖ్య 57 ప్రకారం నెలవారీ ప్రమోషన్,అర్హత ఉన్న టీచర్లకు జెఎల్,ఎంఈఓ,డివై డిఈఓ, డైట్ లెక్చరర్ల ప్రమోషన్ ఇప్పిస్తామని,మోడల్ స్కూల్ టీచర్లకు 010 కింద వేతనాలు ఇప్పించడానికి కృషి చేస్తానని,ఉపాధ్యాయుల సంక్షేమం కోసం ప్రభుత్వంతో నిరంతరం పోరాడుతానని తెలిపారు. నాకు వ్యక్తి గతంగా ఎలాంటి వ్యాపారాలు లేవని ఉపాద్యాయుల, అధ్యాపకుల సంక్షేమం,విద్యారంగ ప్రయోజనాలే కేంద్రంగా పనిచేస్తానని, నన్ను గెలిపిస్తే ఉపాద్యాయుల అధ్యాపకుల గొంతుకగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎస్యుటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వి. శాంతకుమారి, టీపిటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఏ. భుజంగారావు, టిఎస్ఎస్ సీఎస్ టీటీయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి. రాజనర్సు బాపు, టీఎస్యుటీఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి జి. రాజావేణు, టీపిటీఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి మనోజ్, టీఎస్యుటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు వి. కిరణ్ కుమార్, టీఎస్యుటీఎఫ్ జిల్లా కోశాధికారి కిరణ్, టీఎస్యుటీఎఫ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఎం. ఆగచారి తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా అభయంజనేయ స్వామి వార్షికోత్సవం

**ఆసిఫాబాద్ ప్రతినిధి 14 ఫిబ్రవరి సూర్య మేజర్ న్యూస్**
జిల్లాకేంద్రంలోని జాతీయ రహదారి ప్రక్కన అభయం జనేయ స్వామి వారి 14వ చతుర్దశ వార్షికోత్సవన్ని అలయకమిటి ఆధ్వర్యంలో ఘనంగా శుక్రవారం నిర్వహించారు ,ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు వొజ్జులా శిరీష్ శర్మ నేతృత్వంలో .వేదపండితులు మాడుగుల నారాయణ మూర్తి మహేశ. శర్మ వారణాసి శ్రీనివాస్ శర్మ. ఢిల్లీ విజయ్. కుమార్



లు స్వామి వారికి ఉదయం 8 గంటలకు కలశ పూజ స్వస్తి పుణ్యావాహావచనం.నవగ్రహారాధన,ఏకాదశ రుద్రాభిషేకం.స్థాపిత దేవత హావహనం మన్యసూక్త హావనం .పూర్ణ హుతి మంగళహారతి .మహామంత్ర పుష్పం. మహదాశీర్వచనం.తీర్థ ప్రసాద వితరణ. అనంతరం మహా అన్న ప్రసాదం.నిర్వహించారు. ఎమ్మెల్యే కోవ .లక్ష్మి కోవ సాయినాథ్ అలయకమిటి ఛైర్మెన్ మాజీ జడ్పీటిసి అరిగెల నాగేశ్వరరావు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో అలయకమిటి అధ్యక్షులు ధర్మపురి వెంకటేశ్వర్లు కార్యదర్శి గుండ వెంకన్న ప్రచార కార్యదర్శి రాధాకృష్ణ చారి డాక్టర్ మధు శ్రీనివాస్ గడ్డల వెంకటేష్ మురళి గౌడ్ గోపాల్ నాయక్ సుధాకర్ లక్ష్మణ మూర్తి. శరత్ యాదవ్ ఎగర్ష్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ స్కాలర్ షిప్ కు విద్యార్థి ఎంపిక

**బెల్లంపల్లి, ఫిబ్రవరి 14, సూర్య మేజర్ న్యూస్:**
నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్ షిప్ కు తాండూర్ విద్యార్థి ఎండి మక్సూద్ ఎంపికైనట్లు హెచ్‌ఎం దుర్గం శ్రీనివాస్ తెలిపారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 8వ తరగతి ఆంగ్ల మాధ్యమ విద్యార్థి ఎండి మక్సూద్ ఎంపికయ్యారు.నవంబర్ 2024 సంవత్సరంలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన ఎన్ఎంఎంఎస్ స్కాలర్ షిప్ ఎంపిక పరీక్షలో తమ తాండూర్ హైస్కూల్ పాఠశాలకు చెందిన విద్యార్థి అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. విద్యార్థికి ప్రతి సంవత్సరం రూ.12 వేల చొప్పున ఇంటర్మీడియట్ విద్య పూర్తయ్యే వరకు 4సంవత్సరాలలో 48 వేల రూపాయల స్కాలర్షిప్ విద్యార్థి బ్యాంక్ అకౌంట్లో ప్రభుత్వం నేరుగా జమ చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన ఒక కార్యక్రమంలో విద్యార్థి ప్రతిభను ప్రశంసిస్తూ ప్రత్యేక బహుమతిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు. ఉపాధ్యాయులు కలిసి అందజేశారు.అలాగే ఉపాధ్యాయురాలు సరోజ రూ.500 నగదు ఇచ్చారు.తమ పాఠశాలలో పోటీ ప్రవేశ పరీక్షలకు శిక్షణ నిచ్చే అత్యంత ప్రతిభావంతులైన విషయనిష్ణాతులైన ఉపాధ్యాయులు ఉన్నారని, కాబట్టి మండలలోని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని హెచ్‌ఎం కోరారు.ఈ సందర్భంగా ఈ విద్యార్థికి శిక్షణనిచ్చిన ఉపాధ్యాయులందరినీ ప్రధానోపాధ్యాయులు,తల్లిదండ్రులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అజీముద్దీన్, రామన్న, జ్యోతి, భరత్, సత్యనారాయణ,అశోక్ ,వెంకటస్వామి,కృష్ణ ,రమేష్, సంతోష్,నాగరాజు,సరోజ, మహేశ్వరి,గోపి,ఉమామహేశ్వరి,లత,వినోద్ కుమార్, సత్యవతి రాజ్యలక్ష్మి, పాల్గొన్నారు




## అటవీ శాఖ ఆంక్షలు ఎత్తివేయాలని కోరుతూ అఖిలపక్షం ఆధ్వర్యంలో నిరసన

**జన్నారం, ఫిబ్రవరి 14, సూర్య మేజర్ న్యూస్ :**
కవ్వాల్ టైగర్ జోన్ లో అటవీ అధికారులు విధించిన ఆంక్షలు ఎత్తివేయాలని కోరుతూ శుక్రవారం జన్నారం ఆర్ఆర్ ఫంక్షన్ హాల్ వద్ద అఖిలపక్షం ఆధ్వర్యంలో ప్లకార్డులు చేతపట్టుకుని నిరసన తెలిపారు. ఆర్ఆర్ ఫంక్షన్ హాల్లో ఎన్జీవోలతో జరిగిన సమావేశానికి మంచిర్యాల్ ఎఫ్డిపిటి శాంతారామ్, మంచిర్యాల్ డిఎఫ్ఓ శివ్ ఆసిస్ సింగ్ లు హాజరైనట్లు తెలుసుకున్న అఖిలపక్షం నాయకులు తండోపతండాలుగా తరలివచ్చారు. ఎఫ్డిపిటి శాంతారామ్ కిందికి రావాలి అంటూ నినాదాలు చేశారు. అప్పటికి పరిస్థితి చేయి దాటిపోతుందని తెలుసుకున్న జన్నారం ఎస్సై గుండేటి రాజ వర్ధన్ సిబ్బందితో అక్కడికి చేరుకున్నారు. అదే సమయంలో మీటింగ్ నుంచి ఎఫ్డిపిటి శాంతారామ్, డీఎఫ్ఓ శివ్ ఆసిస్ సింగ్ లు రావడంతో ఒక్కసారిగా నాయకులు అధికారులు చుట్టుముట్టారు. లోకల్ నాన్ లోకల్ అనే తేడా లేకుండా అన్ని రకాల వాహనాలను అనుమతించాలని డిమాండ్ చేశారు. ఇక్కడి పరిస్థితులపై అధికారులు దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, ఎవరిని ఇబ్బంది పెట్టే విధంగా వ్యవహరించడం లేదని తమ బాధలను సైతం అర్థం చేసుకోవాలని ఎఫ్డిపిటి శాంతారామ్ నచ్చ చెప్పడానికి ప్రయత్నించారు. క్రింది స్థాయి ఉద్యోగులు రకరకాలుగా చెక్ పోస్టుల వద్ద ఇబ్బంది పెడుతున్నారని, అలాగే సెస్ లను బలవంతంగా వసూలు చేస్తున్నారని ఇప్పటికైనా సమస్య జటిలం కాకుండా పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ వినతి పత్రం అందజేసిన వారిలో నాయకులు మిక్కిలినేని రాజశేఖర్, ఏనుగు సుభాష్ రెడ్డి, గుర్రం మోహన్ రెడ్డి, సోహెల్షా, అజ్మత్, భూమాచారి, ముత్యం సతీష్, అల్లం వెంకట్రాజం, రియాజుద్దీన్, మహమ్మద్ బాబా, ఎస్.కే.ఇక్రమ్, నందు నాయక్, ఇంధన్ పల్లి ఎఫ్ఆర్ఓ కారం శ్రీనివాస్, డిఆర్ఓ తిరుపతిలున్నారు.



### అంగడీశ్వర ఆలయ ఉత్సవాలకు

## వార్షిక క్యాలెండర్ ఆవిష్కరన

**కడెం, ఫిబ్రవరి 14,సూర్య మేజర్ న్యూస్ :**
కడెం మండలంలో 400 సంవత్సరాల క్రితం నిర్మించిన శ్రీ అంగడీశ్వర శివాలయ ఉత్సవాల క్యాలండర్ ను శుక్రవారం ఎమ్మెల్యే



వెడ్మ బొజ్జు పటేల్ ఆవిష్కరించారు. ఆయా గ్రామాల నాయకులు ఉత్సవాలకు ఎమ్మెల్యే ను ఆహ్వానించారు. ఇందులో దుర్గం మల్లేష్, దుల్లె వెంకటేష్ , బొడ్డు గంగన్న, జెడ రాజేందర్, జాడి శివాజీ, కొత్తపల్లి గంగేష్, దుర్గం గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

## కోళ్లకు సోకే వ్యాధుల పై యజమానులకు అవగాహన

**కడెం, ఫిబ్రవరి 14,సూర్య మేజర్ న్యూస్ :**
పౌల్ట్రీ పామ్స్ లలో కోళ్లకు ఏయజమానులకు కోళ్లకు సోకే వ్యాధులపై అవగాహనదైనా వింత వ్యాధులు సోకితే వెంటనే వెటర్నరీ అధికారులకు లేద సిబ్బందికి సమాచారం అందించాలని కడెం మండల వెటర్నరీ వైద్యురాలు డాక్టర్ సౌందర్య అన్నారు. శుక్రవారం ఉదయం కడెం మండలంలోని పాండవపూర్,అంబర్ పేట్ గ్రామాలలో గల 4 పౌల్ట్రీ పామ్స్ ను సందర్శించి ఆయ ఫారాలలో పెంచుతున్న కోళ్లను పరిశీలించారు. పశుసంవర్ధక శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బర్డ్ ఫ్లూ వ్యాధి ముందస్తు జాగ్రత్తలలో భాగంగ కోళ్ల ఫారాలలో కోళ్లను పరిశీలించి ఫామ్ యజమానులకు కోళ్లకు సోకే వ్యాధులపై అవగాహన కల్పించి పలు జాగ్రత్తలపై సూచనలు చేయడం జరిగిందన్నారు. మన మండలంలో ఎక్కడ కోళ్లకు ఎలాంటి వింత వ్యాధులు సోకలేవని కోళ్లు ఆరోగ్యంగానే ఉన్నట్లు తెలిపారు. మండలంలో ఎక్కడైనా కోళ్లు మరణించిన,వింత వ్యాధి సోకినట్టు గుర్తించిన వెంటనే వెటర్నరీ అధికారులకు లేదా సిబ్బందికి సమాచారం అందించాలని కోరారు. ఈ సందర్శనలో ఆమె వెంట వెటర్నరీ సిబ్బంది,కోళ్ల ఫాం యజమానులు పాల్గొన్నారు.



## మహాశివరాత్రి వీడియో చిత్రీకరణ

**ఇచ్చోడ, ఫిబ్రవరి 14, సూర్య మేజర్ న్యూస్..**
మండలంలోని సిరిచల్మా గ్రామంలోని శివాలయం పరిసర ప్రాంతం లో చిత్రికరించారు.రేలా రవి పాడిన పాటకు వీడియో షూటింగ్ చేసారు. ఈ చిత్రంలో నటించిన నటులు రవేంష్,సాంుు,శంకర్,అజేయ్ం, బుమన్న,కుంబోజి సాయి,గోడం ఆశిష్,నటులను అందంగా చిత్రీకరించిన మేకప్ ఆర్టిస్ట్ గాయిత్రి, గుడి పూజారి పాత్ర పవన్ పోషించిన ఈ చిత్రీకరణలో వీడియో ఆర్టిస్టులు గ్రామస్తులు పాల్గొన్నారు.



## పాఠశాలల అభివృద్ధి కొరకు పీఎంశ్రీ కింద మంజూరైన నిధులు సద్వినియోగం చేసుకొని పనులు వేగవంతం చేయాలి

### - జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాదు,సూర్య మేజర్ న్యూస్ :**

పాఠశాలల అభివృద్ధి కొరకు పీఎంశ్రీ కింద మంజూరైన నిధులు సద్వినియోగం చేసుకొని పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్



రాజర్షి షా విద్యా శాఖ అధికారులను ఆదేశించారు.పీఎం శ్రీ పథకం కింద ఎంపికైన 24 పాఠశాలలకు మంజూరైన నిధులను పాఠశాలల్లో వివిధ వసతుల కల్పనకు సత్వరమే వినియోగించాలని పాఠశాలల్లో తరగతి గదులు, కిచెన్ గార్డెన్, ఫీల్డ్ విజిట్, ఎల్ ఈ డీ లైటింగ్, తదితర పలురకాల పనులకు వినియోగించుకోవాలని సూచించారు.విద్యా శాఖ సెక్రటరి శుక్రవారం సమగ్ర శిక్ష, పీఎం ఫండ్స్ పై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ అనంతరం మాట్లాడుతూ ఎంపిక చేసిన పాఠశాలల్లో పీఎం శ్రీ పథకం నిధుల వినియోగం,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతి పై విద్యాశాఖ అధికారులను అడిగి తెలుసుకొని పీఎంశ్రీ పాఠశాలల్లో కేటాయించిన నిధులను సకాలంలో వినియోగించాలన్నారు.ఈ సందర్భంగా శుక్రవారం సాయంత్రం తెలంగాణ బాలికల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల,జూనియర్ కళాశాలను సందర్శించి కిచెన్ షెడ్, డార్మెటరీ, , డైనింగ్ హాల్, తదితర వాటిని పరిశీలించి, పాఠశాల కు అవసరమైన మరమ్మత్తులు కొరకు అంచనాల నివేదిక సమర్పించాలని,ఇన్ కంప్లీట్ బిల్డింగ్ వివరాలను ప్రిన్సిపల్ లలితకుమారిని ఆదేశించారు.అనంతరం పదో తరగతి విద్యార్థులతో ముచ్చటిస్తూ ప్రత్యేక తరగతులను,అభ్యాస దీపికలను వినియోగించుకొని, సబ్జెక్టుల వారీగా తెలియని విషయాలను తెలుసుకోవాలన్నారు. బాగా చదువుకొని పదిలో మంచి ఉత్తీర్ణత సాధించి జిల్లాకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు.

## నేడే విశ్వశాంతి మహాయాగ ప్రారంభోత్సవం

**నస్పూర్, ఫిబ్రవరి 14, సూర్య మేజర్ న్యూస్:**

నస్పూర్ పట్టణ పరిధిలో జిల్లా కలెక్టర్ కార్యాలయము రోడ్డు సమీపంలో నస్పూర్ పోలీస్ స్టేషన్ ఎదురుగా 86వ విశ్వశాంతి మహాయాగ మహోత్సవము శనివారం ప్రారంభోత్సవం చేయుచున్నారు. శ్రీకృష్ణ పీఠాధిపతి కృష్ణ జ్యోతి స్వరూపానంద స్వామీజీ ఆధ్వర్యంలో,శ్రీ వైష్ణవ అయిత చండీ అతి రుద్రం,శ్రీ సీతారామ సామ్రాజ్య పట్టాభిషేకం, విశ్వశాంతి మహాయాగ మహోత్సవం, మార్చి 3 వరకు నిర్వహించుచున్నారు. ఇందులో పదివేల చండి పారాయణములు, 1000 హోమగుండాలు, ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. వచ్చిన భక్తులందరికీ ఉదయం అల్పాహారం మధ్యాహ్నం రాత్రికి అల్పాహారము అందజేస్తున్నారుఈ నెలలో వచ్చే మహాశివరాత్రి రోజున విశేష ఏకాదశ రుద్రహోమము, లక్ష పార్థివ లింగార్చణ,కోటి బిల్వార్చన,పుష్పార్చన,శ్రీ ఉమామహేశ్వర దివ్య కళ్యాణ మహోత్సవం నిర్వహిస్తున్నామని శుక్రవారం జరిగిన ప్రెస్ మీట్ కార్యక్రమంలో సంబంధిత నిర్వాహకులు తెలిపినారు.

### వైద్య కళాశాలలో

## డా. వేణుగోపాల కృష్ణకు సన్మానం

**నిర్మల్ ఫిబ్రవరి 14, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ ప్రభుత్వ వైద్య కళాశాలలో బయోకెమిస్ట్రీ డీఆర్పీ వైద్యులు డా. వేణుగోపాలకృష్ణకు ఆయన కూతురు సుహాసినికి వైద్య కళాశాలలో శుక్రవారం ఘన సన్మానం జరిగింది. తండ్రి కూతురు ఇద్దరూ ఉత్తమ పురస్కారాలు అందుకున్నారు. అవార్డులు అందుకున్న సందర్భంగా సుహాసిని, వేణుగోపాలకృష్ణలను ఎంబీబీఎస్ వైద్య విద్యార్థులు శాలువా, పూలమాలలతో సత్కరించి,మిఠాయిలు పంచి ఆనందాన్ని వ్యక్త పరిచారు.



### సామాజిక అంశాలపై

## జిల్లా పోలీస్ కళాబృందం ద్వారా అవగాహన

**జైనూర్ ఫిబ్రవరి 14 సూర్య మేజర్ న్యూస్**

కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు అదనపు ఎస్పీ ప్రభాకర్ రావు పర్యవేక్షణలో సిర్పూర్ యూ పోలీస్ స్టేషన్ పరిధిలోని మహాగవ్ గ్రామంలో పోలీస్ కళాబృందం



వారు నూతన చట్టాలు,రోడ్డు ప్రమాదాలు,ట్రాఫిక్ నియమాలు, సైబర్ మోసాలు, షి టీమ్స్, గంజాయి నివారణ పై అవగాహన, సీసీ కెమెరాల యొక్క ఆవశ్యకత గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఎస్.ఐ రామకృష్ణ మాట్లాడుతూ.సైబర్ నేరాలు ఇటీవల విపరీతంగా పెరుగుతున్నాయని, సైబర్ నేరగాళ్ల మాయ మాటలు నమ్మి మోసపోవద్దని, ఎవరైనా మోసపోయినట్లైతే 1930 నంబర్కి పిర్యాదు చేయాలని కోరారు. పోలీస్ స్టేషన్ పరిధిలో అన్ని గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. దీని వల్ల గ్రామంలో ఏ సంఘటన జరిగిన వెంటనే తెలుస్తోందని తెలిపారు, సిసి కెమెరాలు ఏర్పాటు సహకరించాలని , తల్లి తండ్రులు పిల్లలకి ఉన్నత చదువులు చదివించాలని అన్నారు.యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకూడదని,ప్రభుత్వం,పోలీస్ తరపున అన్ని విధాల సహాయసహకారులు ఉంటాయని అన్నారు. వాహన దారులు తాగి డ్రైవింగ్ చేయవద్దని, లైసెన్స్ లేకుండ వాహనాలు నడపవద్దని, వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ఆవశ్యకత గురించి వివరించారు.గ్రామాల్లో అనుమానస్పదంగా వ్యక్తులు కనపడితే తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు వివరించారు. మంత్రాలు అంటూ మూడనమ్మకాలు నమ్మవద్దని, గ్రామాల్లో ఏ సమస్య వున్న వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లో తెలుపాలన్నారు, లేదా 100 నెంబర్ కు ఫోన్ చేస్తే నిమిషాల్లో పోలీసులు తమ వద్దకు వస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్.ఐ రామకృష్ణ, పోలీస్ కళా బృందం సభ్యులు రాంచందర్,రోహిత్,శ్రీనివాస్, చంద్రశేఖర్, రజిత,సంఘవి,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

### ఘనంగా బీమా బాయి జయంతి

**వాంకిడి ఫిబ్రవరి 14,సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్లో శుక్రవారం అంబేద్కర్ తల్లి భీమాబాయ్ గారి 171వ జయంతిని భారతీయ బౌద్ధ మహా సభ, అంబేద్కర్ సంఘం, సిద్ధార్థ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా



నిర్వహించారు. ఈ సందర్భంగా భారతీయ బౌద్ధ మహా సభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహల్కర్, అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు జయరాం ఉప్రే లు మాట్లాడుతూ బీమాబాయ్ 14 వ సంతానం భీమ్రావ్ అంబేద్కర్ ను చదివించడం లో అనేక కష్టాలను అధిగమించి ఉన్నత విద్యా వేత్తను ఆ దేశానికి అందించిన మహనీయు రాలు అని అన్నారు. ప్రతి ఒక్క తల్లి తన బిడ్డలను చదివించడానికి అంబేద్కర్ తల్లి భీమాబాయిని ఆదర్శంగా తీసుకోవాలని వారన్నారు. మహనీయుల జయంతి వర్ధంతులను నిర్వహించి సమాజానికి ఆదర్శంగా నిలవాలని గ్రామ యువకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం ప్రధాన కార్యదర్శి దుర్గం సునీల్ కుమార్,ఉపాధ్యక్షులు దుర్గ హంస రాజ్, ఎస్ ఎస్ డి ఇంచార్జ్ దుర్గం సందీప్, బౌద్ధ సమాజ అధ్యక్షులు విలాస్, రాజేంద్రప్రసాద్, బౌద్ధ ఉపాసకులు పాండు జి,నాయకులు రోషన్ ,అరుణ్ , విజయ్, శ్యామ్ రావు, దిలాజి, వివేక్, బల్వంత్,ఇంద్రజిత్, ప్రతాప్ , రమేష్, రాజేశ్వర్ , దేవాజీ, దుర్గం మనోజ్, జాడే రమేష్, దుర్గం చింటూ, విద్యాసాగర్ , మహేష్,మహేందర్, శ్రీధర్, ప్రదీప్ ,తదితరులు పాల్గొన్నారు.

### పైలట్ ప్రాజెక్ట్ ప్రజావాణి కార్యక్రమం

**ఇచ్చోడ ,ఫిబ్రవరి 14, సూర్య మేజర్ న్యూస్,..**

మండల కేంద్రంలోని రైతు వేదికలో శుక్రవారం నిర్వహించిన పైలట్ ప్రజావాణి కార్యక్రమం సీఈఓ జడ్పీ జితేందర్ రెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు పలు సమస్యలపై భూ సమస్యలు, ఎలక్ట్రిక్, రుణమాఫీ, రైతు భరోసా రేషన్ కార్డు, ఆసరా పింఛన్లు, ఇందిరమ్మ ఇండ్లు,అర్జీదారులు దరఖాస్తులు సీఈఓ జడ్పీ, అందజేశారు. వాటికి సంబంధిత అధికారులు వారి సమస్యలు పరిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ, ఎం ఆర్ఓ, ఏఈఓ, ఈఓ పలు గ్రామాల పంచ సెక్రటరీలో ఎఫ్ఏ లు టి ఏ లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా ఉచిత వైద్య శిబిరం

**భైంసా టౌన్,ఫిబ్రవరి 14,సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణంలోని గోపాల్ రావు పాటిల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన వచ్చినట్లు కళాశాల ప్రిన్సిపాల్ కర్రోల్ల బుచ్చయ్య తెలిపారు.కళాశాల విద్యార్థుల ఆరోగ్య సంరక్షణలో భాగంగా సిపిడిసి ఆధ్వర్యంలో భైంసా




డాక్టర్స్ అసోసియేషన్ వారి సౌజన్యంతో ఈ క్యాంప్ ని ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులకు వివిధ రకాల వైద్య పరీక్షలు చేసి సుమారు 2లక్షల రూపాయల విలువైన మందులను ఉచితంగా అందజేశారు.ఈ వైద్య శిబిరంలో పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ దామోదర్ రెడ్డి,డాక్టర్ కుమార్ యాదవ్,డాక్టర్ ముష్కం రామకృష్ణగౌడ్,డాక్టర్ నగేష్,డాక్టర్ మనోజ్,డాక్టర్ ముత్యంరెడ్డి,డాక్టర్ పద్మావతి,డాక్టర్ స్నేహా రెడ్డి,డాక్టర్ చంద్రశేఖర్,డాక్టర్ వైభవ్,డాక్టర్ సురేష్,డాక్టర్ శ్రీకాంత్,డాక్టర్ రాజారెడ్డి,డాక్టర్ మహిపాల్,మెడికల్ సిబ్బంది బాలాజీ,నిఖిల్,సురేష్,సిపిడిసి జనరల్ సెక్రెటరీ మనోజ్ కుమార్,డైరెక్టర్ బాజీరావు భోస్లే,యోగేష్ మందని,గురుకృపా వొకేషనల్ కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. దాదాపు 300కు పైగా విద్యార్థులు ఉచిత వైద్య శిబిరాల్లో వివిధ పరీక్షలు చేయించుకొని ఉచిత మందులను పొందడం జరిగింది అంతేకాకుండా ఈ ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్న విద్యార్థులకు మిగతా స్టాఫ్ అందరికీ కూడా అన్నదాత గుంత సుధాకర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ తమ మామగారి జ్ఞాపకార్థం భోజన సదుపాయాలను ఏర్పాటు చేయడం జరిగింది.

## అలేఖ్య కేసులో మిగిలిన వారికి కూడా శిక్ష పడాలి

### - బాధిత కుటుంబీకుల అభ్యర్థన - స్పందించిన నిర్మల్ జిల్లా ఎస్పీ డాక్టర్ జి. జానకీ షర్మిల

**నిర్మల్ ఫిబ్రవరి 14, సూర్య మేజర్ న్యూస్**

అలేఖ్య కేసులో మిగిలిన వారికి కూడా శిక్ష పడాలని నిర్మల్ జిల్లా ఎస్పీ డాక్టర్ జి. జానకీ షర్మిలను కలిసిన బాధిత కుటుంబీకులు.గత ఏడాది సంచలనం సృష్టించిన అలేఖ్య హత్య కేసులో నిందితుడైనటువంటి ఎ1 జాకింది శ్రీకాంత్ కు బుధవారం జీవిత ఖైదు పాటు రూ.1000 జరిమాన ను విధిస్తూ నిర్మల్ జిల్లా కోర్టు తీర్పు



వెల్లడించింది,ఇందులో భాగంగా బాధితురాలి కుటుంబ సభ్యులు నిర్మల్ జిల్లా ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల ఐపీఎస్ ని కలవడం జరిగింది, ఎ1 కి మాత్రమే శిక్ష పడ్డది, కానీ అట్టి కేసులో హత్యకు కారణమైన ఎ2 మరియు ఎ3 లకు ఎలాంటి శిక్ష వేయకుండా వదిలేసారు అని వారికి కూడా సరైన శిక్ష విధిస్తేనే తమ కుటుంబానికి సరైనా న్యాయం జరుగుతుంది మరియు వారి వల్ల తమ కుటుంబానికి ప్రాణ హాని ఉంది అని ఎస్పీ తో బాధిత కుటుంబం పేర్కొనడం జరిగింది. వెంటనే ఎస్పీ స్పందించి ఈ కేసు విషయంలో హైకోర్టులో అప్పీల్ చేస్తామని అని హామి ఇవ్వడం జరిగింది.

## క్రైస్తవ స్మశాన వాటిక కొరకు స్థలం కేటాయించాలని వినతి పత్రం

**కడెం, ఫిబ్రవరి 14,సూర్య మేజర్ న్యూస్ :**

కడెం మండల కేంద్రంలో క్రైస్తవ స్మశాన వాటిక కొరకు స్థలం కేటాయించాలని కడెం తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ ప్రభాకర్ కు శుక్రవారం కడెం క్రైస్తవులు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కడెం శివారులో గల సర్వేనెంబర్ 35 లో ఉన్న రెండు ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని క్రైస్తవ స్మశాన వాటికకు కేటాయించాలని కోరారు. క్రైస్తవ స్మశాన వాటిక కొరకు పలుసార్లు అధికారులకు మనవి చేయడం జరిగిందని ఇప్పటివరకు ఎలాంటి స్థలం కేటాయించలేక పోవడం వలన కడెం క్రైస్తవులు ఎవరైనా చనిపోతే అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పటికైనా తమ క్రైస్తవ సమాజానికి స్మశాన వాటిక స్థలం కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కడెం క్రైస్తవులు పాల్ కరుణాకర్, సామ్యూల్,సైమన్ తదితరులు పాల్గొన్నారు.